కథారత్నాలు - 4

# హస్కు - గ్యాస్

"ఏది గ్యాసు"

"ఏది హస్కు"

'గ్యాస్'

"హస్కు"

'హస్కు'

'గ్యాస్'

అవి యిలా సశేషంలో కనుక త్రీవ ఘట్టం అనుకుంటే ప్రారంభిస్తుంది ఆమోస్తరు "రూంవు"తో ఇసుక వీధి గోదావరిగట్టెక్కి శ్రద్ధానంద ఘాట్ మెట్ల కేసి నడుస్తున్నారు ఒక యువకుడు ఒక యువతి ఇద్దరూ ఇంగితాల సంగమయ్య కంట బడ్డారు.

సాధారణంగా ఎప్పుడూ దారంట విన వచ్చే ఏ ఉబుసుతునాలే పూర్వోత్తరాలు జన్మలకు మల్లేనే అభేద్యాలు కొన్ని మచ్చుకు వ్రాస్తాను తెలుసుకోండి చూస్తాను.

ఒకచోట నలుగురు పోతున్నారు. అందులో ఒకడు తక్కిన ముగ్గుర్నీ అడి మరీ చెప్పేడు. "వేఖర్చులు చెయ్యను, పట్టుదల ఖర్చులవస్తే మానను". అవి అతగాడికి వచ్చే అంత పట్టుదల ఖర్చులు ఏవంటారు? ఎలకను ఖర్చులా? — ఒక చోట ముగ్గురు పోతూ వకడు చెప్తూంటే తక్కిన యిద్దరు ఊకొడుతూ నడుస్తున్నారు. అడుగులో అడుగు వేసుకుంటూ "కాఫీహోటల్లో నాకాతా తెలుస్తుంది. యేడాదిలో 350 రూపాయలు ఇచ్చాను. అంటె ఏమిటి రోజుకు రూపాయ చొప్పున అన్నమాట". ఏ యేడాదిలో అవి మీకు చెప్పగలరు? ముందనుంచు కున్న సంవత్సరంలోనా? మరోచోట ఒక స్త్రీ గోదావరినుండి బిందెత్తుకొని

కథ 'కు' చక్రవర్తి శ్రీ. శే. కవికొండల వెంకటరావు

అడ్డంగా నడుస్తూ "ఏం నాయనా! చూశావా బొగ్గు అంతాపొడే, అంతా నలే చూచావా నాయనా?" అని అడుగుతుంది. ఆ అడగబడే వాడెవడో? కాటి కాపరి కాదుగదా'. వేరొకచోట యిద్దరు పండితులు నడుస్తూ "ఏనుగు సింహమ్ము ఎలనాగమూడును నొక్కచోటను నిమిడి యుండవలయు". అని ఒకాయన అడుగుతూంటే రెండోవాడు మీనమేషాలు లెక్కిస్తూ దిక్కులు చూస్తాడు. ఆ సమస్యలో వాళ్ళ పద్దది వెంట్రుక తుదా మొదలూ తెలియకేమో?

ఆత్మగతాలకుగానీ, సంభాషణలకుగాని, చూపులకుగాని, చేతలకుగాని, ఇతరులమధ్య దారంట జరిగేవాటికి పూర్వోత్తర సందర్భాలు కనిపెట్టడమనేది బహుక్లిష్టం ఇంగితాల సంగమయ్యకు అలాంటి రంధ్రాన్వేషణంలోకి దిగడం అయిష్టంకూడాను

అయినా ముందుపోయేవాళ్ళు యువతీ యువకులుకదూ. అందులోనూ వాళ్ళిద్దరూ "సీదీ గ్యాస్" "సీదీ హస్కు" అని ఖండనముండనంగా 'బండీ' ఎక్కుతూ వాదించుకుంటూ నడుస్తూవుంటె సంగమయ్యకెంత వాడిక్కూడా సరదాపుట్టింది ఆకళిద్దామనీ, వాళ్ళయొక్క పట్టుపూర్వోత్తరాలు కాస్తంత కనిపెడదామని, వాళ్ళ వెనకాతలే తానూ నడవదొడగేడు.

శ్రద్ధానందఘాట్ మెట్లదగ్గరకు వెళ్ళేసరికి యువకుడన్నాడు, "ఇక్కడ కూర్చుందాం హస్కుమ్మకొనా! 'అని'. అక్కడకాదు కొంచెం ఆనుకుంటామూచ్చం దామోయ్ గ్యాస్‌రాయుడా!" అంది యువతి, ఒకమెట్టుదిగుతూ పక్కకు యువకునితోస్తూ.

మెట్లు [illegible] గాటివి కాబట్టి ఎక్కడ వాళ్ళకూర్చున్నా వాళ్ళకు కొంచెం దూరంలో కూర్చోవచ్చునని సంగమయ్య సంధ్యారాగంకేసి తిలకిస్తూ నిలబడిపోయేడు గట్టుమీద యువకుడూ యువతీ సర్దుకూర్చున్నాక సావకాశంగా సంగమయ్యకూడా పదిగజాల్లో వాళ్ళమీంచి వచ్చేగాలి తనకు తగిలేట్టుగా ఆసీనుడైనాడు.

వాళ్ళమీదనుంచి వచ్చేగాలి అంటే సామాన్యపుగాలా అది? మాంచి యవ్వనపుగాలి, మంచి సరసమైనగాలి, మంచి నాజూకైనగాలి, మంచి నాగరికతతోకూడిన గాలి, ఇంతెందుకు చదవడం? ఇరవైయోశతాబ్దము ముప్పైయోశతాబ్దంల్లోకి దుసెళ్ళి నలభైయోశతాబ్దంమీద కనిదీర్చుకుంటూ వుందా అన్నంత వాడైనగాలి. వలపైనగాలిని.

యువకుడు "నీవాదంలో ఉత్తహస్కు కాకపోతే మరేముంది? ప్రకృతి పురుషుడు అని వేదాంతం రెండే పదార్థాలను ఘోషిస్తూవున్నప్పుడు ఇక ప్రపంచంలో స్త్రీ వ్యక్తికి తావెక్కడుంది? చెప్పు. స్త్రీనికూడా ప్రకృతిలోని భాగం కిందే తీసుకోవలసి వస్తుంది. అప్పుడు స్త్రీ కూడా ప్రకృతియొక్క యితరమూర్తులతోపాటు పురుషునకు అనగా 'మాన్'కు

దానిని అది ఎంచవలసిందేగా. దానిని మించి జగత్తులో మరో ప్రతిపాదన చేయడానికి వీల్లేదు. మరో ప్రతిపాదన చేస్తే అది అంతా ఉత్తహస్కా". అన్నాడు.

యువతి "నీవాదం" శుద్ధగ్యాస్ అని రూఢిచేస్తున్నాను చూడు. స్త్రీ స్వరూపము శక్తిస్వరూపము అనగా తదితరం అశక్తికోవాడుగొన్నది. అన్నమాటేగా తదితరంలోకే పురుషుడు వస్తాడుగా. అప్పుడు మనం అనుకోవలసింది పురుషునకు శక్తిలేదనేగా — పురుషునకు శక్తి లేనప్పుడు వానికి స్వతంత్రం వుండేం లేకేం. వాని స్వతంత్రం అప్పుడు గాలి తిరిగే ఎండు రావాకులకున్న స్వతంత్రం వంటిదేనని అనుకోవలసివస్తుంది. ఆంతేత విరర్థకం. కాబట్టి స్త్రీకే స్వతంత్రం వుండాలి. అప్పుడే స్వతంత్రం అన్న శబ్దం రాణింపులోకి వస్తుంది" అన్నది.

యువకుడూ యువతీ ఏదో వేదాంతం మాట్లాడుకుంటూ వున్నారుగాని ఏకాంతం చెప్పుకోవడంలేదుగదా అని సాహసించి సంగమయ్య కాస్త దగ్గరగా జరిగి చనువుగా పలకరించి 'అమ్మాయీ అబ్బాయీ మీరు అనుకునేవాట్లో ప్రకృతి, పురుషుడు, శక్తి, అశక్తి, తెలిసినాయిగాని, నాకు, హస్కా అంటే ఏమిటి? గ్యాస్ అంటే ఏమిటి?' అన్నాడు.

"హస్కా అంటే చూడండి" sooty chimney పొగగొట్టాలు పెద్దవి. ఎత్తుగా పట్నాలమధ్యనే ఒక్కొక్క చోట వేస్తూ హుస్సూ కక్కవచ్చే రైసుమిల్లులలో అనగా ధాన్యం మరలలో తయారై ఇవతలకు పారవేయబడే ఊకలేంది అడూకట నేను 'ఈ గ్యాసురాయుడు మాపుకు'. అందియువతి. సంగమయ్య అనే మధ్య వ్యక్తి దొరికినాడుగదా అనేధైర్యంతో అన్నట్టు గట్టిగా యువకుడన్నాడు. "గ్యాసు అంటేనండీ — ఇనపసిలెండరు ఎఱుగరునాయనా". అంటే బారపొడుగు మూరెడు వారమగల ఇనపఖడ్డీ బరువుదే, దాంట్లోంచి యివతలకువచ్చి సీసాసీళ్ళల్లో కెక్కి అణిగిమణిగివుండి ఒక్కమాటు కొడితే గబ్బురంగరంతోసహా బుస్సుమని పైకివస్తుందే అదీగ్యాస్ అంటే దాన్ని బట్టి నన్ను గ్యాసురాయుడూ అంటూ ఈ హస్కమ్మ ఆక్షేపిస్తుంది అని అన్నాడు. 'ఈ రెండూ వచ్చాకే మన దేశంలో వాగుడు ఎక్కువైంది. ఇంత బలహీనంలోకి మనదేశం దిగిపోయింది' అన్నాడు సంగమయ్య.

యువకుడూ యువతికూడా 'ఏమండీ అలా అంటారు. మాదివాగుడా? మాది బలహీనతా?' అన్నారు కొట్టొచ్చినట్లు.

"కాదు ఒకళ్ళది గ్యాసు ఒకళ్ళది హస్కా ఒకళ్ళది Soda gass Iron

cylender ఒక్కది Rice factory sotoy chimney" అన్నాడు సంగమయ్య లేచి వెళ్ళిపోతూ

"వాడెవడో చాలా obsence గా మాట్లాడే లుచ్ఛాలాగున్నాడే" అంది యువతి. "కాదు, వాడూ మాకోవకు చెందినవాడే Soda gass Iron cylender గాదే. తనతో హస్కు కొట్టేది దొరుకుతుందా అని చూస్తున్న వాడే" అని అన్నాడు యువకుడు. దూరంగా దరోధీర్ఘీమరు ఫిబ్రవరి చీకట్లో స్ట్రైండయి కూసింది. 'బాగాకవి పెట్టేవు' అంది యువతి ★

---

(11వ పేజీ తరువాయి)

వేళ ఈవిధంగా పిలిచి అడిగితే నాయనిం వారికెంత నగుబాటు! ఛప్పన్న గుడారాల నట్టనడుమనున్న నలభై స్తంభాల నావ తీర్థపు గుడారంలో ఉంపించినటువంటి రాజముద్రికను నాయనింవారు కాపాడలేకపోయారన్న పైనం వెలికివస్తే యింకేముంది? రాజముద్రికని కాపాడలేకపోవడం రాజ్యాన్ని రక్షించగల సామర్థ్యతలేదని చాటించుకోడమే దాక!

'సాధనం ఏమిటా?' అని నాయనిం వారు తలపట్టుకు యోచించసాగారు. వారిని కన్నార్పకుండా చూసింది హేమాంగి "దక్షత తగలడ్డట్టేవుంది" అని శ్రీవారు స్వగతంగా విసుక్కొన్నారు.

'త గ ల డ్డ ం' అన్నమాట విన్న హేమాంగి తన్నేలినవారిని చూసింది. చూసి వారు తలపట్టుకు కూర్చోవడం చిత్తగించింది

"నాయుడా! తలపట్టుకు కూర్చుంటే ఏం ప్రయోజనం" అంది.

'తలకట్టుకు పడుకోండి' అని సలహా యిచ్చింది. ఆ నెరజాణ.

'పడుకున్నంటే...' అని అర్ధోక్తిలో అడిగారు వారు.

'తగలడుతుంది!' అందామె.

'ఏమిటి?'

'అది తమకు అనవసరం నన్నేలిన నాయనింవారికి కావలసినది రాజముద్రిక భద్రంగా తిరిగిరావడం. నా మాట వింటే అది జరుగుతుంది' అందామె.

రెప్పపాటుకాలం నాగమ నాయకులు హేమాంగిని చూశారు

తెల్లవారిందని వైతాళికులు గుడారం వెలుపల గానంచేస్తూ నాయనింవారికి మేలుకొలుపులు పాడుతున్నారు. వారు హేమాంగి సలహాప్రకారం తలకట్టుకు పడుకొన్నారు.

## 2

కృష్ణదేవరాయలవారు కటకం ముట్టడించి కన్యాకుమారిదాకా రాజ్యం యేలుతూవుండగా మధురలో చంద్రశేఖర పాండ్యుడున్నా, తంజావూరులో